క్లుప్తంగా

ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం



సిరికొండ: మండలంలోని న్యావనంది, కొండూరు, చిన్నవాల్‌గోట్, తాళ్లరామడుగు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సిరికొండ సొసైటీ చైర్మన్ గంగారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. జిల్లా రైతుబంధు సమితి కన్వీనర్ మంజుల, డైరెక్టర్లు, సర్పంచులు నర్సారెడ్డి, శ్రీనివాస్, లక్ష్మీ నర్సయ్య, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు..



సిరికొండ: మండలంలోని తాళ్ల రామడుగు గ్రామపంచాయతీ పరిధిలోగల వడ్డెర కాలనీలో శుక్రవారం సీసీ రోడ్డు పనులను జెడ్పీటీసీ మాన్సింగ్ నాయక్ ప్రారంభించారు. సర్పంచ్ లక్ష్మీ నర్సయ్య, ఎంపీటీసీ గోవర్ధన్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: మండలంలోని కేశపల్లిలో సీసీ రోడ్డు పనులను ఎంపీపీ కుంచాల విమల ప్రారంభించారు. జెడ్పీటీసీ తనుజారెడ్డి, సర్పంచ్ మైదం మహేశ్వర్, ఉపసర్పంచ్ బాస్కర్, ఎంపీటీసీ గంగాధర్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో చలివేంద్రం..



సుభాష్‌నగర్: నగరంలోని వినాయక్‌నగర్‌లో గల హనుమాన్ జంక్షన్ చౌరస్తాలో శుక్రవారం మాధవ స్మారక సేవా సమితి ఇందూర్ ఆధ్వర్యంలో అఖిల భారతీయ సామాజిక సమరసత కన్వీనర్ శ్యాంప్రసాద్‌జీ చలివేంద్రాన్ని ప్రారంభించారు. అంతకుముందు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. సహప్రాంత ప్రచారక్ ప్రభుజీ, బీయస్ రెడ్డి, నగర సంఘచాలక్ శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: మండల కేంద్రంలోని నడిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం చలివేంద్రంను సర్పంచ్ కులాచారి సతీష్‌రావు ప్రారంభించారు. ఎంపీటీసీ నర్సయ్య, వార్డు మెంబర్లు, పంచాయతీ కార్యదర్శి నిట్టు కిషన్‌రావు పాల్గొన్నారు.

తూంపల్లిలో దంత వైద్యశిబిరం



సిరికొండ: మండలంలోని తూంపల్లి గ్రామంలో శుక్రవారం హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని దంత వైద్యశిబిరం నిర్వహించారు. శాంత మల్టీస్పెషాలిటీ డెంటల్ క్లినిక్ వైద్యుడు భాస్కర్ నాయక్ ప్రజలకు దంత పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు. సర్పంచ్ పల్లె బాలమణి మల్లేష్, ఎంపీటీసీ లింగం, ఫౌండేషన్ చైర్మన్ శ్రీకాంత్ పాల్గొన్నారు

మానవత సదన్‌కు చేయూతనందిస్తాం



డిచ్‌పల్లి: మానవతసదన్ పిల్లలకు అవసరమైన సామగ్రి అందజేయడంలో యూనియన్ బ్యాంక్ తమవంతు చేయూత నందించేలా సహకరిస్తామని బ్యాంక్ డీజీఎం నరేంద్రకుమార్ హామీ ఇచ్చారు. మండల కేంద్రంలోని మానవత సదన్‌లో శుక్రవారం నిర్వహించిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం డీజీఎం మాట్లాడుతూ.. సదన్‌లోని 101 మంది పిల్లలకు స్కూల్ బ్యాగ్‌లు అందజేశారు. అవసరమైన వారికి కంప్యూటర్‌లు, అవసరమైన ఇతర సామగ్రి అందిస్తామని తెలిపారు. బ్యాంక్ మేనేజర్లు మిన్నయ్య, నందన్‌కుమార్, సదన్ లైజనింగ్ ఆఫీసర్ సుధాకర్‌రావు, కేర్‌టేకర్ రమేష్, రవి ఉన్నారు.

నీటి కొరత లేకుండా చూడాలి

డిచ్‌పల్లి: వేసవి దృష్ట్యా గ్రామంలో మంచినీటి కొరత లేకుండా పంచాయతీ పాలకవర్గం చర్యలు తీసుకోవాలని గ్రామసభలో తీర్మానించారు. మండలంలోని నడిపల్లి మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం సర్పంచ్ కులాచారి సతీష్‌రావు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. జీపీ కార్యదర్శి నిట్టు కిషన్‌రావు గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. అభివృద్ధి పనులపై దృష్టిసారించాలని పలువురు కోరారు. ఉప సర్పంచ్ అజహర్, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

అంబేడ్కర్‌కు ఘన నివాళి



డిచ్‌పల్లి మండలకేంద్రంలో..



పడకల్ గ్రామంలో..



ధర్పల్లి మండల కేంద్రంలో..



ధర్మారం (బి) గ్రామంలో..



సిరికొండ మండల కేంద్రంలో..



నగరంలోని మెడికల్ కళాశాలలో..



బెటాలియన్‌లో నివాళులు అర్పిస్తున్న కమాండెంట్ సత్యశ్రీనివాసరావు, అసిస్టెంట్ కమాండెంట్స్, సిబ్బంది

భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్‌కు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, స్వచ్ఛంధ సంస్థలు, యువజన, దళిత సంఘాల నాయకులు ఘన నివాళులు అర్పించారు. నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో శుక్రవారం అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారత జాతికి, బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆయన చేసిన సేవలను వక్తలు కొనియాడారు. పలు చోట్ల అన్నదానం, సేవా కార్యక్రమాలు చేపట్టారు. డిచ్‌పల్లి ఏడో బెటాలియన్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి కమాండెంట్ ఎస్‌వీసత్యశ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అసిస్టెంట్ కమాండెంట్స్ వెంకటేశ్వర్లు, ఆంజనేయరెడ్డి, భాస్కరరావు, ఆర్ఐలు, ఆర్ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు. డిచ్‌పల్లిలోని బస్టాండ్ వద్ద అంబేడ్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఆర్.భూపతిరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. 9ఏళ్ల పాలనలో సీఎం కేసీఆర్ దళితులను అన్ని రకాలుగా మోసం చేశారన్నారు. కేవలం 125అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయగానే దళితులను అభివృద్ధి చేసినట్లు కాదని విమర్శించారు. దళితుడిని సీఎం చేస్తానని, దళితులకు మూడెకరాల భూమి పంపిణీ చేస్తానని, డబుల్‌బెడ్ రూం ఇళ్లు ఇస్తానని కేసీఆర్ మోసం చేశారని మండిపడ్డారు. ఎమ్మెల్యేలు ఒక్కో లబ్ధిదారుడి వద్ద రూ.3లక్షల వరకు ముడుపులు తీసుకుని దళితబంధు మంజూరు చేస్తున్నారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. – సాక్షి నెట్‌వర్క్



నిజామాబాద్ నగరంలో..



ధర్మారం(ఎం) గ్రామంలో ..



నర్సింగ్‌పల్లి గ్రామంలో..



నిజామాబాద్ పోచమ్మగల్లీలో..



నగరంలోని సీపీ కార్యాలయంలో..



జెడ్పీ చైర్మన్ ఆధ్వర్యంలో..



బీజేపీ ఆధ్వర్యంలో..



టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో..



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

పిల్లలకు పండ్ల పంపిణీ



నిజామాబాద్‌నాగారం: నగరంలోని రెడ్‌క్రాస్‌లో శుక్రవారం అంబేడ్కర్ జయంతి సందర్భంగా తలసేమియా పిల్లలకు రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ బుస్స ఆంజనేయులు పండ్లు పంపిణీ చేశారు. రాష్ట్ర కార్యవర్గసభ్యుడు తోట రాజశేఖర్, శ్రీనివాస్, లక్ష్మి నారాయణ, వెంకటేశ్వరులు పాల్గొన్నారు.

నగరంలో మజ్జిగ..



సుభాష్‌నగర్: నగరంలోని పులాంగ్ చౌరస్తాలో శుక్రవారం అంబేడ్కర్ జయంతి సందర్భంగా ధన్‌పాల్ లక్ష్మీబాయి విఠల్‌గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేపట్టారు. అంతకుముందు ట్రస్ట్ చైర్మన్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అలాగే నగరంలోని పలు డివిజన్లలో దళిత సోదరులతో కలిసి జెండాలను ఆవిష్కరించారు. రాజ్యాంగాన్ని మారుస్తానని ప్రకటించిన సీఎం కేసీఆర్‌ను గద్దెదించాలని ఆయన పేర్కొన్నారు. దళితుడిని సీఎం చేస్తానని మొదలు.. దళితబంధు వరకూ అన్ని మోసాలేనని, దళితులకు సీఎం క్షమాపణ చెప్పాలని డిమాండ్‌చేశారు. నాయకులు, కార్పొరేటర్లు నాగోళ్ల లక్ష్మీనారాయణ, గోపిడి స్రవంతిరెడ్డి, పంచరెడ్డి ప్రవళిక, పంచరెడ్డి లావణ్య, మాస్టర్ శంకర్, మీసేవ శ్రీనివాస్, భాస్కర్, హరీష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'భట్టి'ని కలిసిన జిల్లా నేతలు



ఖలీల్‌వాడి: పీపుల్స్‌మార్చ్ చేస్తున్న కాంగ్రెస్ శాసన సభ ఫ్లోర్‌లీడర్ మల్లు భట్టి విక్రమార్కను శుక్రవారం మంచిర్యాల క్యాంపులో జిల్లా నాయకులు కలిశారు. అంబేడ్కర్ జయంతి ఆయన చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఏఐసీసీ సెక్రటరీ రోహిత్‌చౌదరి, రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్, పీసీసీ ఉపాధ్యక్షుడు తాహెర్‌బిన్‌హుందాన్ పాల్గొన్నారు.

శ్రీకృష్ణుడు సేదతీరిన పల్లె!

- నాటి దారిపల్లెనే.. నేటి ధర్పల్లి
- త్రేతాయుగం నాటి చరిత్ర పల్లె సొంతం



ధర్పల్లి గ్రామ చిత్రం

దర్పల్లి: త్రేతాయుగంలో శ్రీకృష్ణుడు ఉత్తర భారత నుంచి దక్షిణభారతం పర్యటనకు బయలుదేరిన సమయంలో దారి మధ్యలో ఆగిన పల్లెని దారిలోనిపల్లెగా పేరుగాంచిందని.. కాలక్రమేణ ధర్పల్లిగా ప్రసిద్ధిగాంచిందని ప్రతీతి. రాజుల కాలంలో ధర్పల్లికి చుట్టుపక్కల పెద్దపెద్ద నగరాలుగా సీతాయిపేట్, హోన్నాజిపెట్, దమ్మన్నపేట్ ఉండేవి. దీంతో వ్యాపారులు, ధనవంతులు వ్యాపారం కోసం ఈ నగరాలకు వచ్చేవారని, అలా వచ్చేటప్పుడు దారి మధ్యలో సేద తీరేవారు. ఆ గ్రామాలకు వెళ్లే దారి ప్రధాన కూడలీలో ఈ గ్రామం ఉండడంతో దారిపల్లెగా పేరుగాంచిందని.. రాను రాను ధర్పల్లిగా రూపాంతరం చెందిందని పూర్వీకులు చెబుతున్నారు.

పల్లె నుంచి మండలంగా..

చిన్న దారిపల్లెగా ఉన్న గ్రామం మెల్లిమెల్లిగా అభివృద్ధి చెందుతూ మండలంగా రూపాంతరం చెందింది. 1960వ సంవత్సరంలో గ్రామం పలు అభివృద్ధి పనులకు నోచుకుంది. దీంతో గ్రామం రూపురేఖలు మారుతూ వచ్చాయి. 1964లో గ్రామానికి విద్యుత్ సరఫరా, 1970లో బ్యాంకు, పోస్ట్ ఆఫీస్ ఏర్పడి రోడ్ల నిర్మాణానికి నోచుకుంది. 1985లో మండల వ్యవస్థ రూపొందడంతో చుట్టుపక్కల గ్రామాలకు ప్రధాని కూడలిగా ఉన్న ధర్పల్లిని మండలంగా ఏర్పాటు చేశారు. అప్పటి ఎమ్మెల్యే థామస్ సహకారంతో పంచాయతీరాజ్‌శాఖ మంత్రి కర్ణం రామచంద్రరావును కలిసి విన్నవించడంతో వారి కృషి ఫలితంగా ధర్పల్లి మండలంగా ఏర్పాటయిందని పూర్వీకులు చెబుతున్నారు. 1987లో మండలకేంద్రంలో 5ఎకరాల స్థలంలో 30పడకల ప్రభుత్వ ఆస్పత్రిని నిర్మించారు.

చరిత్రకు సాక్ష్యం.. జగన్నాథ ఆలయం..

ధర్పల్లి మీదుగా జగన్నాటక సూత్రధారి శ్రీకృష్ణుడు వెళ్లాడనే దానికి నిదర్శనంగా మండల కేంద్రంలోని మాలగుట్టపై పెద్ద బండరాల మధ్య జగన్నాథుని ఆలయం నెలకొని ఉంది. శ్రీకృష్ణుడు లోక సంచారం చేస్తూ నడిచిన నేల కాబట్టే ఆయనకు గుర్తుగా ఆలయం నిర్మించి పూజలు నిర్వహిస్తున్నారు. ఆలయం శిథిలావస్థకు చేరడంతో 2007లో ఆలయ పునర్నిర్మాణం కోసం గ్రామస్తులు రూ.5లక్షల వరకు చందాలు వసూలు చేశారు. అలాగే దేవాదాయ శాఖకు నిధుల మంజూరుచేయడంతో నూతన ఆలయం నిర్మించి ఆలయాన్ని పునఃప్రారంభించారు.



ధర్పల్లిలోని జగన్నాథస్వామి ఆలయం

చారిత్రక నిలయం..



చరిత్ర ఆనవాళ్లను కాపాడడంలో భాగంగా ఎత్తయిన మాలగుట్టపై జగన్నాథ నూతన ఆలయం నిర్మించడం హర్షణీయం. గుట్టపై నుంచి చూస్తే ధర్పల్లి అందాలతో పాటు చుట్టుపక్కల ఆహ్లాదకరమైన వాతావరణం చూపరులను ఆకట్టుకుంటుంది. చరిత్రకు సాక్ష్యంగా ధర్పల్లిలో ఈ ఆలయం నిలిచింది.

–రాజన్న, ధర్పల్లి

డిచ్‌పల్లి సీఐగా కృష్ణ



డిచ్‌పల్లి: డిచ్‌పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా కృష్ణ శుక్రవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడి సీఐగా పని చేసిన మోహన్ సీసీఎస్‌కు బదిలీ అవగా, సీసీఆర్‌బీలో పని చేస్తున్న కృష్ణ డిచ్‌పల్లికి బదిలీపై వచ్చారు. ఈసందర్భంగా సీఐ కృష్ణ మాట్లాడుతూ.. అందరి సహకారంతో సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,100	వెండి (కిలో)	75,500
22 క్యారెట్స్	56,332	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	16	క్యాప్సికం	40	60
బెండకాయ	40	60	గాజరుగడ్డ	10	20
జీరకాయ	40	60	పచ్చిమిర్చి	30	50
దొండకాయ	15	30	దోసకాయ	15	20
బీర్నిసుకాయ	50	70	ఆలుగడ్డ	15	30
కాకరకాయ	30	50	గోబిగడ్డ	10	20
వంకాయ	25	60	గోబిపువ్వు	20	40
పాలకూర	15	30	బీట్‌రూట్	20	40
మెంతికూర	40	60	గోరు చిక్కుడు	50	70
కొత్తిమీర	25	50	చిక్కుడుకాయ	50	70
పుదీనా	25	50			

– ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1- దసరా-(తెలుగు),1.25,7.35
బలగం-తెలుగు-4.30,10.35
స్క్రీన్-2- రుద్రుడు-(తెలుగు),10.30 1.35,7.25
-రావణాసుర-(తెలుగు),4.30,10.25
స్క్రీన్-3- శాకుంతలం -(తెలుగు),10.30 1.25,4.20,7.20,10.15

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1- శాకుంతలం-3డీ-(తెలుగు) -10.00 ,1.05,4.10,7.15,10.20
స్క్రీన్-2 - రుద్రుడు-(తెలుగు), 12.35, 7.00
దసరా -(తెలుగు),3.45,10.10
స్క్రీన్-3- శాకుంతలం-2డీ-(తెలుగు)-11.50,2.55,6.00
రుద్రుడు-తెలుగు-9.05
స్క్రీన్-4- రావణాసుర -(తెలుగు) -12.30,3.35,6.40,9.45

దేవి	రావణాసుర
నటరాజ్	రుద్రుడు
లలితామహల్	దసరా
విజయ్	శాకుంతలం

కాంగ్రెస్ హయాంలోనే మైనార్టీలకు ప్రాధాన్యత

డిచ్‌పల్లి: కాంగ్రెస్ పార్టీ హయాంలోనే మైనార్టీలకు ప్రాధాన్యత లభించిందని పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాటిపల్లి నగేష్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కేఎస్ఆర్ గార్డెన్స్‌లో శుక్రవారం రంజాన్ మాసం సందర్భంగా ఆయన ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన తండ్రి అడుగుజాడల్లో ముస్లింలకు చేతనైన సాయం అందిస్తానని తెలిపారు. కాంగ్రెస్ నగర అధ్యక్షుడు కేశవేణు, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు జావేద్ అక్రమ్, ఎస్టీసెల్ అధ్యక్షుడు యాదగిరి, నాయకులు శేఖర్‌గౌడ్, డీసీసీ వైస్‌ప్రెసిడెంట్ దయాకర్ గౌడ్, మండలాల పార్టీ అధ్యక్షులు అమృతాపూర్ గంగాధర్, రవి, శ్రీనివాస్, బాల్‌రాజ్, నవీన్‌గౌడ్, ఎల్లయ్య, ఎంపీటీసీ నర్సయ్య పాల్గొన్నారు.



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లింలు



మాట్లాడుతున్న పీసీసీ రాష్ట్ర కార్యదర్శి నగేష్‌రెడ్డి

నగరంలో నేడు..

విద్యుత్ సరఫరాలో కోత

నిజామాబాద్‌నాగారం: నగరంలో విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా కరెంట్ కోతల విధిస్తున్నట్లు నగర ఏడీఈలు చంద్రశేఖర్, తోట రాజశేఖర్, వీరేశంలు ఒక ప్రకటనలో తెలిపారు. నేడు నగరంలోని పవర్‌హౌస్, మిర్చి కాంపౌండ్, తిలక్ గార్డెన్, సుభాష్‌నగర్, అర్సపల్లి, వినాయకనగర్, బోర్గం, ముబారక్‌నగర్, గూపన్‌పల్లి విద్యుత్ ఉప కేంద్రాల్లో మరమ్మతులు ఉంటాయన్నారు. దీంతో ఉదయం 8గంటల నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

హైదరాబాద్‌కు తరలివెళ్లిన జిల్లా నాయకులు

డిచ్‌పల్లి/సిరికొండ/జక్రాన్‌పల్లి/నిజామాబాద్ సిటీ/నిజామాబాద్‌అర్బన్: హైదరాబాద్‌లో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ 125 అడుగుల భారీ విగ్రహ ఆవిష్కరణకు నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, దళిత సంఘాల నాయకులు బస్సుల్లో బయలు దేరారు. అంతకుముందు వారు అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు.



జక్రాన్‌పల్లి నుంచి హైదరాబాద్‌కు బయలుదేరుతున్న నాయకులు..



మాక్లూర్ మండలంలో..



నిజామాబాద్ రూరల్ మండలంలో..